

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నెల్లూరు fb.com/vaartha

PUBLISHED NELLORE, TIRUPATHI, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

6-1-2023 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 337, పేజీలు : 10+4 వెల : 6.50


## హిమాచల్ అసెంబ్లీ స్పీకర్‌గా కుల్‌దీప్‌సింగ్ పఠానియా

## రాజకీయాలకు కర్ణాటక మాజీ సిఎం ఎస్‌ఎం కృష్ణ గుడ్‌బై

5లో

### విదేశీ వర్సిటీల భారత్ క్యాంపస్‌లకు

## యుజిసి అనుమతులు తప్పనిసరి




**న్యూఢిల్లీ, జనవరి 5:** విదేశీ యూనివర్సిటీలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటుచేయాలంటే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అనుమతులు తప్పనిసరి చేసింది. ప్రాథమికంగా అనుమతులు పదేళ్లకు ఇస్తామని ప్యానెల్‌చైర్‌పర్సన్ ఎం జగదీశ్‌కుమార్ గురువారం ప్రకటించారు. విదేశీ యూనివర్సిటీలు క్యాంపస్‌లతోసహా దేశంలో ఏర్పాటుచేసుకోవచ్చని, అయితే కేవలం ఫుల్‌టైమ్ ప్రోగ్రామ్‌లు భౌతిక విధానంలో అమలుచేయాలని ఆన్‌లైన్ లేదా డిస్టెన్స్ విధానంలో అనుమతులు ఇవ్వబడవని స్పష్టంచేసారు.

ఈ యూనివర్సిటీలు తమ సొంత ప్రవేశ విధానం అమలుచేసుకోవచ్చని, అలాగే ఫీజుల వివరాల్లో యుజిసి జోక్యం ఉండదని కుమార్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి ముసాయిదా నిబంధనలను ప్రకటించారు. అయితే ఉన్నత విద్యలో నాణ్యతను కూడా పాటించాలని లేనిపక్షంలో వాటికి అనుమతులపై ప్రభావం పడుతుందని విదేశాల్లో వాటిప్రధాన కేంద్రాల్లో ఎలాంటి నాణ్యతా విద్యాబోధన అమలువుతున్నదో అదేవిధానం ఇక్కడ కూడా అమలుకావాల్సి ఉంటుందని జగదీష్‌కుమార్ తెలిపారు. ఇక నిధులు, నిధుల సమీకరణకు సంబంధించి విదేశీ కరెన్సీ నిర్వహణ చట్టం నిబంధనలకు లోబడి విదేశీ నిధులు సమీకరణకు అనుమతులు ఉంటాయన్నారు.

తుది విడత నిబంధనలను ఈ నెలాఖరుకు సిద్ధం అవుతాయని, సంబంధిత వర్గాలనుంచి అభిప్రాయాలు, సూచనలు సలహాలు కూడా కోరుతున్నట్లు తెలిపారు. పదేళ్లపాటు అనుమతులు ఇచ్చినతర్వాత రెన్యువల్‌కు తొమ్మిదో సంవత్సరంలో పరిశీలన చేస్తామని వాటి పనితీరు, ఇతర పూర్తి సమాచారం అందచేయాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించి యుజిసి నిబంధనలకు లోబడి వాటికి అనుమతులు రెన్యువల్‌చేయడంజరుగుతుందని తెలిపారు.

### బెంగాల్‌లో నలుగురికి

## బిఎఫ్7 వేరియంట్

2లో

# చదువుతో పాటే ఆరోగ్యం

### ● ప్రత్యేక యాప్ వల్ల టీచర్లకు పునశ్చరణతో మంచి ఫలితాలు ● డీఎస్సీ 98 ఉపాధ్యాయులకు సత్వరమే పోస్టింగ్‌లు ● విద్యార్థులకిచ్చే ఆహారంతో బెల్లం, రాగిమాల్ట్ ● 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లపై అవగాహన పెంచాలి: సిఎం జగన్



**విజయవాడ, జనవరి5, ప్రభాతవార్త ప్రతినిధి:** పూర్వప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీలతో సహా అన్ని స్థాయిల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల పూర్తి దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యతో పాటుగా నాణ్యమైన ఆహారాన్ని, ఆరోగ్యాన్ని అందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతోనే విద్యారంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చామని స్పష్టం చేసారు. 8వ తరగతి విద్యార్థులకు అందించిన ట్యాబ్స్ నిర్వాహణకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో కంపెనీ సర్వీసు సెంటర్లు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. ట్యాబుల వాడకం. పాఠాలు నేర్చుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

తరగతి గదుల డిజిటలైజేషన్‌లో భాగంగా ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఏర్పాటుపై తీసుకుంటున్న చర్యలు అధికారుల నివేదికల్లో తెలిపినట్లు కార్యచరణలో పెట్టాలన్నారు. స్కూల్ పిల్లలకు ఆహారంలో ఇప్పుడిస్తున్న బెల్లంతో పాటుగా రాగి మాల్ట్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం తీసుకుని వస్తున్న ప్రతి సంస్కరణలోను ఉపాధ్యాయుల భాగస్వామ్యం తప్పని సరిగా ఉండాలన్నారు. ఆర్థిక కారణాల వలనే ఉన్నత విద్యను అందుకోలేక పోయాననే మాట ఏ విద్యార్థి నోట రాకూడదన్నారు. విద్యాశాఖపై సీఎం జగన్ అధికారుల నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. గురువారం సీఎం జగన్ పాఠశాల విద్యపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ఉన్నత యాంత్రాంగంతో సీఎం జగన్‌మాట్లాడుతూ ఇంగ్లీషు మాధ్యమం అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉపాధ్యాయులకు పునశ్చరణకు అవకాశం కల్పించామన్నారు. ఈ విధానం మంచి ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. తద్వారా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. బోధనాంశాలకు సంబంధించి ఉపాధ్యాయ విద్యార్థులు శిక్షణలో నూతనంశాలు ఉండాలన్నారు. ఈ సంస్థలకు అవసరమైన ప్రాథమిక వసతులను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. టీచర్లకు జరుగుతున్న శిక్షణ తదితరంశాలపై తనకు వచ్చే సమావేశంలో నివేదికలు అందించాలన్నారు. విద్యా సంస్కరణలు, మౌలికంగా చేపడుతున్న మార్పులకు సంబంధించి ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు అవసరమన్నారు.

వారు ఇచ్చే ప్రతి సలహా. సూచనలు, మార్గదర్శకాలను కీలకంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులతో నిత్యం ఇంటరాక్ట్ అయ్యేది ఉపాధ్యాయులన్నారు. వారికి అన్ని అంశాలపై అవగాహన ఉంటుందన్నారు, వారిని సమన్వయ పర్చుకుంటునే నూతన విద్యా విధానం అమలులో ముందుకు వెళ్లాలన్నారు. స్కూల్లో సదుపాయాలపై ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వెంటనే కాల్ చేసే విధంగా ఒక నెంబరు పెట్టాలన్నారు. ప్రతి స్కూల్లో అందరికి కనిపించే విధంగా ఈ నెంబరును ప్రదర్శించాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రతి పాఠశాలల్లోను అందరికి కన్పించే విధంగా నెంబరును పెట్టాలన్నారు. ఈ కాల్‌సెంటరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అందుకు అనుగుణంగ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇంగ్లీషు బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలన్నారు. ఇంగ్లీషు ఉచ్ఛారణ, భాష, వ్యాకరణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. దీని కోసం పాఠ్య ప్రణాళికపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలకు ఇది వరకే డిక్షనరీలు ఇచ్చామని, వాటిని వినియోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు విద్యార్థులతో మూడు ఇంగ్లీషు పదాలపై అర్ధవంతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ పదాల ఉచ్ఛరణతో పాటుగా విద్యార్థులకు ఏయే సందర్భంలో వీటిని ఉపయోగించాలో, ఉపయోగించకూడదో ≫2



### గంగిరెడ్డి బెయిల్ రద్దుపై 'సుప్రీం'లో ముగిసిన

## విచారణ

**విజయవాడ, జనవరి5, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ పార్లమెంటు సభ్యుడు వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఏ1 నిందితుడు బెయిల్ రద్దు అంశంపై సుప్రీం కోర్టులో విచారణ ముగిసింది. ఈ కేసుల్లో వాదనలు విన్న తరువాత జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సీటి రవికుమార్ ధర్మాసనం తీర్పును వాయిదా వేసింది. వైఎస్ వివేకానందరెడ్డి సిఎం జగన్‌కు చిన్నాన్న, ఆయన 2019లో హత్యకు గుర య్యారు. ఎపి సీఐడీ ఈ కేసుపై విచారణ నిర్వ హించినా నిందితులను గుర్తించ లేక పోయింది. తదనంతర కాలంలో ఈ కేసును దర్యాప్తును సిబిఐ చేపట్టింది. అయితే సిబిఐ దర్యాప్తు చేపట్టక ముందు ఎర్ర గంగిరెడ్డికి కడప ≫2

### రాష్ట్రంలో ఓటర్ల తుది జాబితా

## విడుదల

### మొత్తం 3,99,84,868 ఓట్లర్లు

### పురుషుల కన్నా మహిళలే ఎక్కువ

**విజయవాడ, జనవరి5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. 2023 జనవరి1వ తేది నాటికి అర్హులైన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం విడుదల చేసింది. ఈ ఓటర్ల జాబితాను అనుసరించి ఏపీలో 3,99,84,868 మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం ఓటర్లలో మహిళలు 2,02,21,455 మంది ఉన్నారు. పురుష ఓటర్లు 1,97,59,489 మంది ఉన్నారు. వీరు కాకుండా థర్డ్ జెండరు ఓటర్లు 3924మంది ఉన్నారు. కొత్తగా కొత్త 3లక్షల మూడు వేల 225 మంది ఓటర్లు నమోదయ్యారు. రాష్ట్రంలో అత్యధికంగా కర్నూలు జిల్లాలో 19,42,233 మంది ఓటర్లు, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 7,29,085 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. గతేడాది కాలంలో 7,51,411 మంది ఓటర్లు తగ్గారు. ఈ జాబితా ప్రకారం డ్రాఫ్ట్ జాబితాలో పురుష ఓటర్లు కోటి 96లక్షల 49వేల 849మంది ఉన్నారు. తుది జాబితాలో కోటి 96లక్షల, 93వేల, 678 మందిగా ఉన్నారు. ఇటు మహిళా ఓటర్లు డ్రాఫ్ట్ జాబితాలె 2 కోట్ల 1లక్షా 32వేల 271 మంది ఉన్నారు. తుది జాబితాలో మహిళా ఓటర్లు సంఖ్య పెరిగినట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

# రాష్ట్రంలో 'అప్రకటిత ఎమర్జెన్సీ'

### పోలీసు కుట్రలతోనే కందుకూరు, గుంటూరు ఘటనలు: చంద్రబాబు



**కుప్పం, జనవరి 5 ప్రభాతవార్త :** తాను చేస్తున్న పోరాటం తన కోసం కాదని రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, పిల్లల భవిత అంధకారం కాకూడదనే పోరాటం చేస్తున్నట్లు ప్రతిపక్ష నేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం చిత్తూరుజిల్లా కుప్పం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులతో తాను పోరాటం చేస్తున్నానన్నారు. రాష్ట్రంలో తాను ఎక్కడా తిరగకూడదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రాణ రక్షణ ఎవరికి ఉందని ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిస్థితులు ఎమర్జెన్సీని తలపిస్తున్నాయన్నారు. ఇది పోలీసులు, ఉన్మాదుల రాజ్యమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధి బీహార్ కంటే దారుణంగా మారిందన్నారు. రాష్ట్రంలో కొందరు పోలీసులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని అలాంటి వారిపై చట్టాన్ని అతిక్రమించేవారిపై ప్రైవేట్ కేసులు పెడతామని చంద్రబాబు పేర్కొన్నారు. పోలీసుల కుట్రతోనే కందుకూరు, గుంటూరు సంఘటనలు జరిగాయని పేర్కొన్నారు. ఓ వ్యక్తి అరాచకశక్తిగా మారి ఉన్మాది, శాడిస్ట్, సైకోలా మారారన్నారు. తాను గతంలో సిఎంగా ఉన్నపుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, విజయమ్మ, షర్మిల, చివరకు జగన్‌రెడ్డి కూడా పాదయాత్రలు చేశారని ఆ సమయంలో తాము ఎవర్నీ అడ్డుకోలేదన్నారు. గతంలో తాను రాజధాని రైతుల వద్దకు వెళ్తే అప్పటి డిజిపి తనపై రాళ్లదాడి చేయించారన్నారు. తన ఇంటిపై, కార్యాలయంపై దాడి చేసిన వారికి మంత్రి పదవులు ఇచ్చారన్నారు. సిఎం జగన్ రెడ్డి రాష్ట్రాన్ని ఉగ్రవాద రాష్ట్రంగా చేయాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు.

**రఘురామను కొడితే సిఎం ఎంజాయ్ చేస్తారు :**

ఎం.పి. రఘురామ కృష్ణంరాజును కొడితే సిఎం జగన్‌రెడ్డి ఎంజాయ్ చేస్తారని, అలాగే పవన్ కళ్యాణ్ సభకు స్థలం ఇస్తే పేదల ఇళ్లు కూల్చేస్తారని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు విమర్శించారు. తనను అసెంబ్లీలో బూతులు తిడితే తాను కౌరవ సభనుంచి బయటకు వచ్చేశానన్నారు. సిఎం జగన్ రెడ్డి ఊరికో సైకోను తయారు చేస్తున్నారన్నారు. రాష్ట్రం అంతా గంజాయి, డ్రగ్స్‌కు నిలయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జిఓనెం 1 చట్టం దేశంలో ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. సిఎం జగన్‌రెడ్డి విభ్రత కోల్పోయారని ఆయన ఇంటికెళ్లడం ఖరారైందన్నారు. వైకాపా నేతలు కూడా రాష్ట్రాన్ని కాపాడుకుంటారా లేదా అని ఆలోచించుకోవాలన్నారు.

5కోట్ల మంది ఓ పక్కనుంటే సిఎం జగన్‌రెడ్డి ఓ పక్క ఉన్నారన్నారు. కుప్పంలో ఏం జరిగిందో ప్రపంచం మొత్తం తెలుసుకున్నారన్నారు. గతేడాది సైతం కుప్పంలో 74మందిపై కేసులు పెట్టారన్నారు. అసెంబ్లీని అపహాస్యం చేశారని, జడ్జిలపై సోషియల్ మీడియాలో కామెంట్లు పెట్టారన్నారు. రాష్ట్రంలో ఏమిటీ అరాచకాలు అని ప్రశ్నించారు. గతంలో తాను 14 ఏళ్లు సిఎంగా, కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటుచేశానన్నారు.

తాను ఇచ్చిన నివేదికలు, ముందుచూపుతో టెక్నాలజీ, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు, జాతీయ రహదారులు నేడు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. హైదరాబాద్ నాలెడ్జ్ ఎకానమీగా మారిందన్నారు. ప్రపంచంలోనే ఇండియా అగ్రదేశం కావాలన్నది తన ఆశయమన్నారు. తెలుగుజాతి పవర్‌ఫుల్ కావాలన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రం కోసం త్యాగాలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా జరుగుతున్న అరాచకాలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తినాని తదితరులు పాల్గొన్నారు.



గురువారం తిరుమలేశుని ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న గవర్నర్ హరిచందన్

## వైకుంఠద్వార దర్శన ఏర్పాట్లు భేష్

### తిరుమలలో రాష్ట్ర గవర్నర్ హరిచందన్

**తిరుమల, జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, అన్ని విధాలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రాష్ట్రగవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు.

కలియుగ వైకుంఠం తిరుమలలో ధనుర్మాసంలో వైకుంఠ ద్వార దర్శనాలకు భక్తులకు టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారని అభినందించారు. ఆలయంలోపల పలురకాల పుష్పాలు, పండ్లతో ముస్తాబుచేసి ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడం బావుందన్నారు.

వైకుంఠద్వార దర్శనానికి గురువారం సాయంత్రం కుటుంబంతో కలసి గవర్నర్ హరిచందన్ తిరుమలకు చేరుకు న్నారు. ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణు గోపాలదీక్షితులు, డిప్యూటీ ఇఓలు రమేష్‌బాబు, పి.హరీంద్రనాథ్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయం లోపలకు చేరుకున్న గవర్నర్ దంపతులు తొలుత ధ్వజ స్తంభానికి మొక్కారు.

అనంతరం ఆనందనిలయంలోని శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ముక్తిమార్గం వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సర క్యాలండర్, డైరీలు అందజేశారు.

## వృత్తి నైపుణ్యానికి అధిక ప్రాధాన్యం

### పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా కోర్సులు

### విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలే కీలకం: మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ, జనవరి5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఏపీ ప్రభుత్వం కమీషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నూతన విద్యా విధానంపై గురువారం సెమినార్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన 17 కోర్సుల పాఠ్యపుస్తకాలను అందజేసారు. విద్యార్థులకు శిక్షణ కోసం నేషనల్ స్టాక్ ఎక్సెంజ్‌తో విద్యాశాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సెమినార్‌లో మంత్రి బొత్స మాట్లాడుతూ కళాశాలలు నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు తగినట్లుగా ఉండాలనే స్కిల్ డవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందుకే మంత్రివర్గంలో ప్రత్యేకంగా ఒక పోర్టు పోలియో పెట్టినట్లు తెలిపారు. నూతన విద్యావిధానాన్ని అమలు చేయడంతో ఏపీ దేశంలోనే ముందుంది. ఎపి నుంచి వచ్చిన విద్యార్థులు గ్లోబల్ స్టూడెంట్ అనిపించుకోవడం ముఖ్యమన్నారు. అందుకే ఆంగ్ల మాధ్యమం, సిబిఎస్ఇ సిలబస్ ప్రవేశపెట్టామన్నారు. లక్ష మందికి పైగా విద్యార్థులకు మైక్రోసాఫ్ట్ ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం చేస్తున్న ప్రతీ పైసా ఖర్చు సంక్షేమం కోసమే అన్నారు. ప్రభుత్వం పెడుతున్న పెట్టుబడి, దానిని వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ విషయంలో మన రాష్ట్ర యువత ముందంజన ఉంటుందన్నారు. వారిలోని ఇన్నోవేటీవ్ క్యారెక్టరును వెలుగులోకి తీసుకుని వచ్చే విధంగా పాఠ్యంశాలు, కార్యచరణ ప్రణాళిక ఉండాలన్నారు.

మనం అనుకున్నట్లు పాలిటెక్నికల్ కాలేజీలు ఎంప్లాయిమెంట్ ఓరియేంటేడ్‌గా ఉండాలంటే జాతీయంగాను, అంతర్జాతీయంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలన్నారు. అందుకు అనుగుణంగా కొత్త కోర్సులను రూపొందించాలన్నారు. ఇవి స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్పుచేసినవై ఉంటే మరింత మంచిదన్నారు. నైపుణ్యాలను మెరుగు పర్చడానికి ప్రతి పార్లమెంటు నియోజక వర్గంలో ఒక స్కిల్ డెవలెప్‌మెంట్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇది వరకే పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ వంటి కోర్సులను పూర్తి చేసిన వాళ్ల ప్రతిభకు అక్కడ మరింత మెరుగులు పెడతారన్నారు. చిన్న, చిన్న పనులు నేర్పించ డానికి కుడా కోర్సులు ప్రవేశపెడతార ≫2

### టిటిడి అంచనాలకు చేరువగా

# 'వైకుంఠ ద్వార దర్శనం'

## రోజువారీ 80వేలమంది అంచనా



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎంతో పవిత్రమైన "వైకుంఠద్వార"దర్శనాలకు సామాన్యభక్తులు ఆశించిన స్థాయిలో రావడం లేదా!?అనే ప్రశ్నలు టిటిడి వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ధనుర్మాసంలో మోక్షం పొందాలనే విశ్వాసంతో వైకుంఠ ద్వార దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో (సరాసరి రోజుకు 28వేలువరకు), ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు (సరాసరి రోజువారీగా 50వేలు టోకెన్లు) పొందిన సామాన్యభక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం యంత్రాంగం సకల సౌకర్యాలు కల్పించినా, ఆలయంలోపల ప్రశాంత సాఫీ దర్శనాలు చేసుకునేలా వాతావరణం లేదనే కారణాలా!! అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు నిదర్శనంగా రోజుకు 80వేలమంది భక్తులకు జనవరి 2వతేదీ నుంచి 11వ తేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు చేయించేలా టిటిడి అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం పదిరోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రోజుకు 25వేలు, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ రోజుకు 2వేలు టిక్కెట్లు, తిరుపతిలోనే ఆఫ్‌లైన్‌లో రోజుకు 50వేల టోకెన్లు జారీ చేశారు. అదనంగా వివిఐపిలు, విఐపిలు స్వయంగా వస్తే వారికి, రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లోని పేద ప్రజలకు మరో వెయ్యిమందికి ≫2

## రాత్రికి రాత్రే 50వేల మందిని వెళ్లగొట్టలేం

### ఉత్తరాఖండ్ మెగా కూల్చివేతలపై సుప్రీం స్టే

2లో

# ప్రజాస్వామ్యం అపహాస్యం! - జిఒ నంబర్ 1 తేవడంపై టిడిపి ఆగ్రహం



**తిరుపతి,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య దేశంలో ఉన్న ఏరాజకీయ పార్టీఅయినా, పార్టీ నేతలైనా ర్యాలీలు, బహిరంగ సభలు జరుపుకునే స్వేచ్ఛ ఉందని, అయితే ఏకంగా రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీలు ఇలాంటి కార్యక్రమాలు చేయకుండా అడ్డుకునేందుకు అధికార వైసిపి ప్రభుత్వం జిఒ నంబర్ 1 ఇవ్వడం దారుణమని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న ఆదరణ, స్పందన చూసి ఓర్వలేక, వైసిపి ప్రభుత్వం పతనం మొదలైందని జిఒ తీసుకురావడం జరిగిందని టిడిపి ఆరోపణలు గుప్పించింది. ప్రభుత్వం ఏ పనిచేపట్టినా, ప్రజల కోసం మంచి నిర్ణయాలు తీసుకున్నా ప్రతిపక్షాలు కూడా అభినందించే విధంగా ఉండాలన్నారు. చిత్తూరుజిల్లాలో తెలుగుదేశం అధినేత సొంత నియోజకవర్గం కుప్పం పర్య టనకు ముందు అర్థరాత్రి చీకటి జిఒ తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. ఈ జిఓను వెంటనే ఉపసంహరించుకోవాలని నినదిస్తూ గురువారం మధ్యాహ్నం తిరుపతిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి రాష్ట్ర, జిల్లా నాయకులు సు గుణమ్మ, నర సింహ యాదవ్, సూరా సుధాకర్‌రెడ్డి, పుష్పావతియాదవ్ , ఆర్‌సి మునికృష్ణ, ఊకా విజయ కుమార్, సింగంశెట్టి సుబ్బరామయ్య, దంపూరి భాస్కర్, వట్టి కుంట చిన్నబాబు, కృష్ణయాదవ్, మహేష్‌యాదవ్, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిఓ నంబర్ ప్రతులను దగ్ధం చేశారు.

# రేణిగుంటలో ఎంబిబిఎస్ కళాశాలను ప్రారంభించిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**రేణిగుంట, జనవరి 5 ప్రభాతవార్త:** శ్రీవారి ముఖ ద్వారమైన రేణిగుంట విమానాశ్రయంకి వెళ్లే మార్గంలో శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్



మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ కాలేజీని రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ గురువారం ప్రారంభించారు. 2022-23 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు స్వాగతం, శుభాభినందనలు తెలియజేశారు. ముందుగా గవర్నర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ గీతాలాపన అనంతరం కార్యక్రమాలను ప్రారంభించారు. ఎంబీబీఎస్ విద్యార్థులనుద్దేశించి రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్న నినాదంతో వైద్య విద్యార్థులు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని మధ్య తరగతి పేద ప్రజలకు ఆరోగ్యం, విద్యను అందించే దృష్టితో ప్రతిష్టాత్మక సంస్థలు మూడు శ్రీ కాంచి కామకోటి ట్రస్టు సాయిరాం ఫౌండేషన్, ఒరిస్సాలో ఇప్పటికే సేవలందిస్తున్న విజ్ఞాన భారతి చారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందించడానికి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కలసి వచ్చినందుకు సంస్థలను అభినందించారు. శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో 2022-23 విద్యా సంవత్సరానికి 150 ఎంబీబీఎస్ విద్యార్థులకు నేటి నుంచి వైద్య విద్య అందించే కార్యకలాపాలను ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ 350 పడకల ఆస్పత్రితో పాటు 62 ఐసీయూ పడకలు, 32 అత్యవసర పడకలు సౌకర్యంతో, 5 ప్రపంచ స్థాయి ఆపరేషన్ థియేటర్లు, 24 గంటలు అధునాతన ట్రామా కేర్ సదుపాయాలతో సెంట్రల్ ల్యాబ్, రేడియాలజీ సౌకర్యాలతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు వారి ఆర్థిక నేపథ్యంలో సంబంధం లేకుండా అధునాతన వైద్య, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత కల్పిస్తారని ఆశిస్తున్నా నన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మనుషుల్లో మహనీయుడుగా పేదల తలరాతలు మారుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నవరత్నాలు అమలు చేసి పేదలు ఆర్థికంగా ఎదగాలని విద్య, ఆరోగ్యం, ఇళ్లు అందించడంతో ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. కూలీలు, డాక్టర్లు, కలెక్టర్లు కావాలని, పేదరికాన్ని లేకుండా చేయడమే లక్ష్యంగా కులం, మతం చూడకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రజని మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క వైద్య కళాశాలను అందించే దృక్పథంతో ఉన్నారన్నారు. వైద్య ఆరోగ్య రంగాన్ని నాడు-నేడుతో 1600 కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు మార్చి పేదలకు వైద్య విద్య అందించాలని రూ.8500 కోట్లతో కొత్తగా 17 ప్రభుత్వ కళాశాలు తీసుకురావడం మాములు విషయం కాదన్నారు. వీటిలో ఈ ఏడాదే 5 వైద్య కళాశాలలు ప్రారంభం కానున్నాయని ప్రస్తుతం ఉన్న 11 ప్రభుత్వ కళాశాలలో 2300 సీట్లకు అదనంగా మరో 750 అందుబాటులోకి రానున్నాయన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు రోగులకు ఊపిరి పోయాలని అన్నారు. నేను డాక్టర్ కావాలని తిరుపతి పద్మావతి కళాశాలలో బైపీసీ తీసుకున్నానని డాక్టర్ కావాలనుకుని యాక్టర్ అయి పొలిటీసియన్‌గా మారనన్నారు. వైద్యో నారాయణో హరి అంటారు, మనం ఊపిరి పోసిన దేవునికి, ఊపిరి నిలిపే వైద్యునికి మాత్రమే దండం పెడతామన్నారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో రేణిగుంట త్వరలో స్టడీ హబ్‌గా మారుతుందన్నారు. పేదలకు సేవలందించాలనే గొప్ప భావనతో నేడు మన రాష్ట్ర గవర్నర్ శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభోత్సవం చేశారన్నారు. 2005లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన ఆస్పత్రికి ఆయన కొడుకు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించడం సంతోషమన్నారు. అనేక రాష్ట్రాల పిల్లలు ఇక్కడ చదువుకోడానికి ఇక్కడికి రావడం సంతోషంగా ఉందని, ఇప్పటికే ఐఐటీ, ఐజర్ వంటి విద్యా సంస్థల వల్ల ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతుందని దీమా వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో కళాశాల డా. తిరుపతి ప్రాణిగ్రహి, చైర్మన్ సాయిప్రకాష్ లియోముత్తు, గవర్నర్ కార్యదర్శి ఆర్‌పిసిషోడియా, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, కళా శాల డీన్ సుధాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు వైద్య విద్యా ర్థులు వారి తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

# తులసీరావు భౌతికకాయానికి నివాళులర్పించిన సిఎం జగన్

## కుటుంబ సభ్యులకు ఓదార్పు




**యలమంచిలి, జనవరి 5 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బయల్దేరి 12 గంటల ప్రాంతంలో యలమంచిలి ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుని, అనంతరం రోడ్డు మార్గాన పార్టీ కార్యాలయం వద్ద గల ఏర్పాటు చేసిన స్థలంలో సందర్శనార్థం ఉంచిన ఆడారి తులసీరావు భౌతికకాయానికి ఆయన నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా సిఎం వెంట మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాలనాయుడు, టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, స్థానిక ఎమ్మెల్యే యూవి రమణమూర్తి రాజు (కన్నబాబు), పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు తదితరులు ఉన్నారు. కాగా విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు (85) బుధవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించి అక్కడే మృతి చెందారు. అనకాపల్లి జిల్లా యలమంచిలికి చెందిన తులసీరావు 30 ఏళ్లుగా విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఉన్నారు. ఆయనకు భార్య, కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తె పిల్లా రమాకుమారి యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉండగా, కుమారుడు ఆనంద్ కుమార్ విశాఖ డెయిరీ వైస్ చైర్మన్‌గా, విశాఖ పశ్చిమ నియోజక వర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా కూడా ఉన్నారు. సాయంత్రం తులసీరావు ఇంటి నుంచి అంతిమ యాత్ర రథంలో భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆయన వ్యవసాయ పొలంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. నిబద్ధత కలిగిన నాయకుడు తులసీరావు : మంత్రి అమర్నాథ్ రాజకీయాల్లో నిబద్ధత కలిగిన నాయకుడు తులసీరావు అని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో పాటు గురువారం తులసీరావు పార్థివదేహానికి గుడివాడ అమర్నాథ్ నివాళులర్పించారు. క్షీర విప్లవాన్ని దశ దిశలా వ్యాపింపజేసిన వ్యక్తి తులసీరావు : బొత్స సత్యనారాయణ 35 సంవత్సరాలు విశాఖ డెయిరీని విజయపథంలో నడిపించి, క్షీర విప్లవాన్ని దశ, దిశలా వ్యాపింపజేయడంతో పాటుగా రైతులను తమ కుటుంబ సభ్యులుగా చూసుకున్న వ్యక్తి తులసీరావు అని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

పాడె మోసి అభిమానాన్ని చాటుకున్న సీనియర్ టీడీపీ నాయకులు పప్పల చలపతిరావు ఆడారి తులసీరావు కృషికార్ లోకా పార్టీ, స్వతంత్ర పార్టీ, జనత, టిడిపిల్లో కీలకమైన పాత్ర పోషించిన సంగతి విధితమే. అయితే ఆయన మృతికి సంతాపంగా యలమంచిలి టిడిపికి చెందిన మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అయిన పప్పల చలపతిరావు, తులసీరావు పార్థివ దేహానికి నివాళులర్పించడంతో పాటుగా పాడె కూడా మోసి తులసీరావుపై ఆయనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

# ఇన్‌ఫార్మర్ నెపంతో గిరిజనుడి దారుణ హత్య

## ఘటన స్థలంలో కె.టి.ఎ.కమిటి పేరుతో లేఖ

**చింతూరు జనవరి 5 ప్రభాతవార్త:** ఇన్‌ఫార్మర్ నెపంతో సోయం సుబ్బయ్య(40) అనే గిరిజనుడిని బుధవారం అర్ధరాత్రి మావోయిస్టులు ధారుణంగా హతమార్చారు. ఈ ఘటన ఎయస్‌ఆర్ జిల్లా చింతూరు మండలం, జువ్విగూడెం గ్రామములో చోటుచేసుకుంది. మృతదేహం వద్ద మావోయిస్టులు సిపిఐ మావోయిస్టు, కుంట ఏరియా కమిటి పేరుతో హిందిలో ఉన్న లేఖను వదిలివెళ్లారు. ఆ లేఖలో 2018సం॥లో సుబ్బయ్య ఇచ్చిన సమాచారంతో కామ్రేడ్ కామాను బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని, అప్పడే సుబ్బయ్యను పద్దతి మార్చుకోవాలని హెచ్చరించినా మాట వినకపోవటంతో హతమార్చినట్టు మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. మృతుడి భార్య గౌరమ్మ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం అర్ధరాత్రి సమయంలో తుపాకులతో సుమారు 10 మంది తమ ఇంటి వద్దకు వచ్చి నిద్రిస్తున్న సుబ్బయ్యను లేపి బయటకు తీసుకొని వచ్చి ఆమెను(తనను) బయటకు రాకుండా ఇంటిలోపల పెట్టి గడియపెట్టారని, తమ ఇంటి సమీపంలో మామిడి చెట్ల వద్ద సుబ్బయ్యను చితకబాధి హతమార్చినట్టు ఆమె తెలిపింది. ఘటన స్దలంలో హత్యకు ఉపయోగించిన కర్రలు సైతం అక్కడే ఉన్నాయి. ఘటన స్దలం మామిడి చెట్ల వద్ద కావటంతో గురువారం తెల్లవారేకల్ల మామిడి చెట్ల మీద ఉండే చీమలు మృతదేహం నిండా అలుముకున్నాయి. గత కొంతకాలంగా స్దబ్దగా ఉన్న ప్రాంతంలో మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ నెపంతో గిరిజనుడిని హతమార్చటంతో సరిహద్దు ప్రాంతాల్లో మళ్ళి భయానక వాతావరణం అలుముకున్నట్టే.





ఘటన స్దలంలో సుబ్బయ్య మృతదేహం మావోయిస్టుల పేరుతో దొరికిన లేఖ

# నా పోరాటం రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకే

## - రాష్ట్రంలో ప్రాణ రక్షణ ఎవరికి ఉంది, ఎపిలో ఎమర్జెన్సీ పరిస్థితులు! ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

**కుప్పం, జనవరి 5 ప్రభాతవార్త** తాను చేస్తున్న పోరాటం తన కోసం కాదని రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, పిల్లల భవిత అంధకార ం కాకూడదనే పోరాట ం చేస్తున్నట్లు ప్రతిపక్ష నేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం చిత్తూరు జిల్లా కుప్పం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులతో తాను పోరాటం చేస్తున్నానన్నారు. రాష్ట్రంలో తాను ఎక్కడా తిరగకూడదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రాణ రక్షణ ఎవరికి ఉందని ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిస్థితులు ఎమర్జెన్సీని తలపిస్తున్నాయన్నారు. ఇది పోలీసులు, ఉన్మాదుల రాజ్యమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధి బీహార్ కంటే దారుణంగా మారిందన్నారు. రాష్ట్రంలో కొందరు పోలీసులు ప్రజాస్వామ్యంను అపహాస్యం చేస్తున్నారని అలాంటి వారిపై చట్టాన్ని అతిక్రమించేవారిపై ప్రైవేట్ కేసులు పెడతామని చంద్రబాబు పేర్కొన్నారు. పోలీసుల కుట్రతోనే కందుకూరు, గుంటూరు సంఘటనలు జరిగాయని పేర్కొన్నారు. ఓ వ్యక్తి అరాచకశక్తిగా మారి ఉన్మాది, శాడిస్ట్, సైకోలా మారారన్నారు. తాను గతంలో సిఎంగా ఉన్నపుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, విజయమ్మ, షర్మిల, చివరకు జగన్‌రెడ్డి కూడా పాదయాత్రలు చేశారని ఆ సమయంలో తాము ఎవర్నీ అడ్డుకోలేదన్నారు. గతంలో తాను రాజధాని రైతుల వద్దకు వెళ్తే అప్పటి డిజిపి తనపై రాళ్లదాడి చేయించారన్నారు. తన ఇంటిపై, కార్యాలయంపై దాడి చేసిన వారికి మంత్రి పదవులు ఇచ్చారన్నారు. సిఎం జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఉగ్రవాద రాష్ట్రంగా చేయాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. రఘురామను కొడితే సిఎం ఎంజాయ్ చేస్తారు : ఎం.పి. రఘురామకృష్ణంరాజును కొడితే సిఎం జగన్‌రెడ్డి ఎంజాయ్ చేస్తారని, అలాగే పవన్ కళ్యాణ్ సభకు స్థలం ఇస్తే పేదల ఇళ్లు కూల్చేస్తారని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు విమర్శించారు. తనను అసెంబ్లీలో



బాధితుడిని పరామర్శిస్తున్న చంద్రబాబు

బూతులు తిడితే తాను కౌరవసభనుంచి బయటకు వచ్చేశానన్నారు. సిఎం జగన్‌రెడ్డి ఊరికో సైకోను తయారు చేస్తున్నారన్నారు. రాష్ట్రం అంతా గంజాయి, డ్రగ్స్‌కు నిలయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జిఒనెం 1 చట్టం దేశంలో ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. సిఎం జగన్‌రెడ్డి విజ్ఞత కోల్పోయారని ఆయన ఇంటికెళ్లడం ఖరారైందన్నారు. వైకాపా నేతలు కూడా రాష్ట్రాన్ని కాపాడుకుంటారా లేదా అని ఆలోచించుకోవాలన్నారు. 5కోట్ల మంది ఓ పక్కనుంటే సిఎం జగన్‌రెడ్డి ఓ పక్క ఉన్నారన్నారు. కుప్పంలో ఏం జరిగిందో ప్రపంచం మొత్తం తెలుసుకున్నారన్నారు. గతేడాది సైతం కుప్పంలో 74మందిపై కేసులు పెట్టారన్నారు. అసెంబ్లీని అపహాస్యం చేశారని, జడ్జిలపై సోషియల్ మీడియాలో కామెంట్లు పెట్టారన్నారు. రాష్ట్రంలో ఏమిటీ అరాచకాలు అని ప్రశ్నించారు. గతంలో తాను 14 ఏళ్లు సిఎంగా, కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటుచేశానన్నారు. తాను ఇచ్చిన నివేదికలు, ముందుచూపుతో టెక్నాలజీ, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు, జాతీయ రహదారులు నేడు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. హైదరాబాద్ నాలెడ్జ్ ఎకానమీగా మారిందన్నారు. ప్రపంచంలోనే ఇండియా అగ్రదేశం కావాలన్నది తన ఆశయమన్నారు. తెలుగుజాతి పవర్‌ఫుల్ కావాలన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రం కోసం త్యాగాలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా జరుగుతున్న అరాచకాలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తినాని తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు ఓ శవాలనాయుడు

## రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా ధ్వజం

**తిరుపతిరూరల్, జనవరి 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఓ వీధి రౌడీలా వ్యవహరిస్తున్నాడని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా ధ్వజమెత్తారు. మనస్సున్న నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డిని సైకో, ఉన్మాది అనడం బాధాకరమన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై పార్టీ పరిశీలకులు, ఎమ్మెల్యేల సమావేశంలో గురువారం తాజ్‌హోటల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ చంద్రబాబు లాంటి రాజకీయ ఉన్మాది దేశంలోనే లేడన్నారు. బాబు రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి కూడా వెన్నుపోటు రాజకీయాలే అని పేర్కొన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా చంద్రబాబునాయుడు నిలిచాడన్నారు. గతంలో గోదావరి పుష్కరాలలో 29మందిని పొట్టనపెట్టుకున్నారని, కందుకూరులో 8మందిని బలికొన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. జనవరి 1న గుంటూరు ముగ్గురు మహిళల ప్రాణాలను తీసారన్నారు. చంద్రబాబునాయుడు పబ్లిసిటీ కోసం డిసెంబర్ 31న జనవరి 1న ప్రజల ప్రాణాలను బలికొన్నారని, ప్రజల ప్రాణ రక్షణ కోసమే జీవో నెంబర్ 1ను తీసుకురావడం జరిగిందన్నారు. 1861 పోలీసు చట్టాన్ని తీసురావడం జరిగిందన్నారు. కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగిన గెలుపు వైకాపాదే అన్నారు. 175 సీట్లకు 175 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. జనసేన అధినేత పవన్‌కు మానవత్వం లేదన్నారు. ఇప్పటంలో గోడలు తొలగిస్తేనే నానా హంగామా చేసి పవన్, కందుకూరులో 8మంది మృతిచెందిన, గంటూరు 3మహిళలు మృతి చెందితే కనీసం ఆ కుటుంబాలను పరామర్శించలేదన్నారు. పవన్‌కు చంద్రబాబునాయుడుకు తొత్తుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. స్వంత జిల్లాలోనే ముగ్గురు అన్నదమ్ములు ఓడారని గుర్తు చేసారు. ప్రజా సమస్యలపై స్పందించని ప్రజలే రాజకీయ సమాధి కడతారన్నారు. ఈ సమావేశంలో వైకాపా ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన్‌రెడ్డి, వరప్రసాద్, ఆదిమూలం, వైకాపా సీనియర్ నేత రెడ్డివారి చక్రపాణి రెడ్డి, నియోజకవర్గాల పరిశీలకులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో వేధింపుల పాలన కొనసాగుతోంది

## టిడిపి నేత అచ్చెన్నాయుడు

**మంగళగిరి, జనవరి 5, ప్రభాతవార్త :** ప్రతిపక్ష పార్టీనేతలను వేధించడంలో పోలీసులు, ప్రభుత్వం నిమగ్నమయ్యారు. కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావును అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని ఏపి టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బహిరంగ సభలు నిర్వహిస్తే హత్యాయత్నం కేసులు, ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టడం ప్రభుత్వ దుర్మార్గానికి పరాకాష్టగా మారింది. కనీసం ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పకుండా అదుపులోనికి తీసుకుంటున్నారు. ఏ అంశంలోనైనా ఒక వ్యక్తిని అరెస్టు చేసే ముందు 41(ఎ) నోటీసులు ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చింది. కానీ జగన్‌రెడ్డి చేతిలో కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్న పోలీసులు.. కోర్టులు ఇచ్చిన ఆదేశాలను తుంగలోతొక్కుతూ పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. కోర్టులు షోకాజ్ నోటీసులు ఇస్తున్నా కానీ పోలీసుల తీరు దున్నపోతు మీద వర్షం పడిన చందంగా ఉంది. జగన్‌రెడ్డి డైరెక్షన్‌లో డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాద్‌రెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తున్నారు. టిడిపి అధికారంలోనికి వచ్చాక మా రియాక్షన్ ఎంటో చూపిస్తాం, రానున్న రోజుల్లో మీరంతా కోర్టుబోనులో చేతులు కట్టుకోక తప్పదు, ఓటమి అంచున వేలాడుతున్న జగన్‌రెడ్డి పిచ్చి

# ఇంటూరి నాగేశ్వరరావు, రాజేష్ అరెస్టు





**కందుకూరు(నెల్లూరు), జనవరి5 ,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ను హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం 5గంటల సమయంలో పోలీసులు అరెస్టు చేశారు. గత నెల 28న జాతీయ టిడిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు కందుకూరుకు ఇదేంఖర్మ కార్యక్రమంలో భాగంగా పర్యటనకు వచ్చారు. రోడ్‌షో అనంత రం ఏరియా వైద్యశాల సమీపంలో చంద్రబాబునాయుడు సభలో మాట్లాడుతున్న సమయంలో జరిగిన దుర్ఘటనలో 8మంది మృతిచెందిన సంఘటనలో కేసులో ఆయనను విచారణ నిమిత్తం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# జైన ఆలయాల పవిత్రత కాపాడండి - జైన సమాజ భారీ నిరసన



**విజయవాడ, జనవరి 5, ప్రభాతవార్త :** ఝార్ఖండ్ రాష్ట్రంలో సమెట్ సిఖర్జి జిలా ్లలో వెలసి దేశంలోనే అత్యంత్య ప్రాచీన దేవాలయమైన సిఖర్జి ఆలయంలో అభివృద్ధి పేరిట సాగిస్తున్న అక్రమ కార్యకలాపాలకు సహకారం అందిస్తున్న ఝార్ఖండ్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా జైనులు గురువారం భారీ నిరసన చేపట్టి తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు మరియు ఇతర అధికారులకు వినతి పత్రాలు అందచేశారు. దేశం మొత్తంలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందుకు అనుగుణంగా విజయవాడలో గురువారం జైనుల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యమాలు చేపట్టామని జైన్ సమాజ్ నిరసన కార్యక్రమంలో రాజు సోలంకి తెలిపారు.

# అధికారం చేజారుతుందన్న భయంతోనే సిఎం జగన్ అరాచకపర్వం

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**మంగళగిరి, జనవరి 5, ప్రభాతవార్త :** అధికారం చేజారిపోతుందన్న భయంతోనే ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో అరాచకపర్వానికి తెరలేపారని, తన పాలనపై పెల్లుబికుతున్న ప్రజావ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే కుప్పంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతల నుండి కార్యకర్తల వరకు పోలీసులతో అణచివేత చర్యలకు పాల్పడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య పేర్కొన్నారు. జగన్ నియంతృత్వ పాలనను నిరసిస్తూ వేలాదిమంది ప్రజలు రోడ్లపైకి వచ్చారని, 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు జడ్ ప్లస్ కేటగిరిలో ఉన్న జాతీయస్థాయి ముఖ్యనేత 7సార్లుగా కుప్పం అసెంబ్లీ నియోజకవరా ్గనికి ప్రాతినిధ్యం వహిస్తున్నాని వివరించారు. కుప్పంలో నిన్నటి రోజున పోలీసుల ప్రవర ్తన రాజ్యాంగంలోని అర్టికల్ 19(2)కి విరుద్ధం,. పోలీసులు ఉద్దేశ్యపూర్వకంగానే ఏకపక్షంగా టిడిపి కేడర్‌పై దౌర్జన్యానికి దిగారు. టిడిపి నేతలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై 307కేసు నమోదు చేయడం పోలీసుల దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. పోలీసుల లాఠీచార్జిలో 20మంది టిడిపి కార్యకర్తలు, మహిళలకు గాయాలయ్యాయి. తోపులాట జరిగినప్పుడు చట్టప్రకారం ఐపిసి సెక్షన్ 353,332 వంటి సెక్షన్లు నమోదుచేసి విచారించే అవకాశముంది. అలాంటిది ఏకంగా అటెంప్టివ్ మర్డర్ కేసు నమోదు చేయడం దిగజారుడు తనానికి పరాకాష్ఠ, టిడిపి నాయకులు, కార్యకర్తలకు సిఐ, పోలీసులను చంపేంత వైరం ఎందుకు ఉంటుంది. బ్రిటిష్‌పాలనలో కూడా ఇప్పటి మాదిరిగా నిర్బంధాలు, ఆంక్షలు విధించిన దాఖలాలులేవు. 1861యాక్టు అమల్లో ఉన్నప్పటికీ గాంధీజీ దండియాత్ర, ఉప్పుసత్యాగ్రహం నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహాద్ సత్యాగ్రహం తోపాటు పలుమార్లు నిరసన చేపట్టిన సందర్భాలు ఉన్నాయి. ఆ సమయంలో కూడా జగన్ మాదిరి ఫాసిస్ట్ చర్యలకు పాల్పడలేదు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై పోలీసులు బనాయించారు.

